
# బలే సినేమాలు!



## రంధి సోమరాజు



సినేమాలు సినేమాలు
అన్నీ సినేమాలే
ఆలు... అదేనర్రా... య్యేటంటారమ్మా... ఆల్ని

ఆ ఈరో ఈరమ్మలు
య్యెంచక్క అత్తమానం
సేతులుచ్చుకోడమే... సెంపలుచ్చుకోడమే...
కిందద్తారు మీదద్తారు
మీది మీది కెగలాక్కుంటారు
కలేసీసుకోని తారు దమ్ముల్లా
పల్లాని కొగ్గేసిన రోలూ రోకల్లా
దుర్రో... దుర్రో... వో దార్లేత్తారు...
బలే బలే కరకజ్జం... మంచం మిటాయి...!
ఆలు కలేసీసుకుంటుంటే
యిరోగోడే
కూకోని సూత్తున్నోల్ని
సుకంగ పొదువుకుంటున్నట్టు
ఆలు వో... కసెక్కిపోతారు
అయినుకీములూ; బెల్లం ముక్కా సద్దొన్నం మింగేత్తున్నట్టు
ఆ వుప్పులో కాలు జారి కాలు మద్పుకోకుండానే
బట్ట తడ్సిపోతూ వున్నా...
సీ అనుకోరు... కడిగేసుకుంటే య్యేటీనేదు...

పొద్దొనరుగోడికి డబ్బులు రాలాలంటే య్యిదే
వొయినం!

ఆ ఈరోగోడు ఆడి లవ్వు సుట్టూతా
గుడిలో తిరిగినట్టే వో తిరుగుతాడు
య్యా శ్శెనంలో యా తోటల్ల
ఆ శ్శెనంలో ఆ దొడ్లల్ల
య్యింకో శ్శెనంలో గోదారి గట్టుంట
మరింకో శ్శెనంలో సంద్రం వొడ్డంట
దేముళ్ళే ఆల ఆటలు సూత్తూ నిలువు గుడ్లేసేత్తారు
వొక్క శ్శెనంలోనే య్యా జోడు గుర్రాలు—
నోకంలోని అన్ని సోకు దిబ్బలంట ఎలా
కా ఖ్యాపేత్తారో అని ముక్కు మీద ఏలేసుకోకు!
పెపంచకం ముందల కెల్లిపోడమంటే య్యిదేన్రారే...
మన తెలుగోల్ని సూసే రాజీవు బాబు
య్యా సదువు సద్వేత్తున్నాడు!

ఆ మట్టున వొక్క దెబ్బని సంద్రం పాలోమని మీదడి
దబీల్న గట్టును గుద్దీసుకుంటాది
కొండలన్ని ఆటికయ్యే గుండెల్ని పగల్దీ సీనుకోని

ఆల్ని సుట్టేసుకోడానికి దౌడుతీత్తాయి
వో నాయ్నో
య్యేం గెంతులు య్యేం గెంతులు
బూకంపం దాన్నీ లనుకో
బూమి దొల్పుకపోద్ది
జెయ్యిన ఆకాశం లెగ్సిపోయిన
సింపిరి జుత్తు పొట్టేల్లా సంగీతం మీదడిపోద్ది
రాళ్ళు కురుత్తాది
య్యింక య్యాదుల్నిండ ఆ రాల పాటలేన్రా......
కంటరాక్టరు గో డొక్క పొలింటే రోౖడేసేసిగుంటాడు!
ఆ పాలును దేన్నీలు వూపిర్ని బిగదీత్తాయి
ఆ వుమ్ము గంతులు బొచ్చె లెగరగొడ్తాయి
బలే బలే సినేమాలే...
య్యేం సినేమారోయ్ య్యేం సినేమారోయ్ అంటూ
గెంతులేత్తాం
బుట్టెడు రెయ్యిల కూర గంపెడు కోడి పలావు
వొక్క బుక్కలో కలాసీ...
వారెవ్వా... వారెవ్వా......!
ఆలకి సెనానికో దిరేసు!
మూడే మూడు నిమసాల్లో ముప్పైయేడు దిరేసులు
మనికి యేడాది కొక్క కోకా కరువే......
దిరేసు గొప్పదా అందలున్న గుంట గొప్పదా?
య్యేమో య్యేటీ సొప్పనేం...
లోనున్న వన్నీ ఆ పడిపోతావుంటే ఎంత ఆయి
గుంటదో...!

య్యీబు సూదు, వుట్టికేవ యెగర్లేని ఈ యీరోగుంటడు
మిద్దెల మీది మిద్దెలకు తారాజువ్వనా లెగ్సి గుంటకాడ
సేరిపోతాడు
ఆడి రాణి ఇమానంలో ఎల్తావుంటే
ఆదు రాబందునా య్యెగిరి యిమానం గూటిలో సేరి
పోతాడు
ఆడి ఆడది జయ్యిన కారులో ఎల్తా వుంటే
ఆదు పొర్లె అందులో శెలయేర్నా దూరిపోతాడు
గుంట గుంటా సందువ శీకిట్నులోరినా వొక్క
శైవంలోనె
అంతటా అలుముకుపోతాడు
య్యేన్ని తమాసాలో యెన్ని తమాసాలో
కాదెహె... సత్తెం... నమ్మితే నమ్ము నేకపోతె సావు...!

ఈ యీరమ్మ గుంట
సొంబుదు నీలేని మొయ్యిలేని సుమ్మగుడ్డ
గుండుగులు గుండుగులే గిలక నేకుండ తోడేత్తాది
అమ్మనాయ్నో... మన కళ్ళు సెమర్తాయి
అందుకేన్రా... సినేమాలంటే డబ్బులు సమర్తా
దేత్తాయ్!

య్యింటి పట్టున కూకోరా అంటదంట
ఆ ఈరోగోడి అసలు పెల్లాం
'నువ్వు ముతక మడ్సి వెహె' అని ఆదు నెగ్సిపోతాడు
యీ కొజ్జా లవ్వుగాడికి యెంత కొవ్వని!

య్యీ సోగ్గాడి సోగ్గత్తెల సోకు సూదు
స్పేట పిౖరల్దానికి ముద్దొచ్చే పోం పిౖరలు
య్యెవకేవు కోక కప్పేగానె
పున్నమి సెంౖదుర్నాగుంటాది
అదెంత సోగ్గుంటదో!
అయీ అంతే...... పోము!
వున్నవి వుత్త నత్తగుల్లల్లా వుంటే య్యేటి సేత్తారు?

ఆళ్ళు సెవిటోళ్ళయ్యీ పర్నేదు
జుత్తునేకపోయినా పర్నేదు
పళ్ళు నేకపోయినా పర్నేదు

ముక్కూ మొగమూ కళ్ళూ స్పెంపలూ
సోకు లేలేసే సొవ్వులూ
కుదురుగుంటే సాలు

## పూల నిర్మాత

వెట్లు
ఆకులతికే పూల నిర్మాత కోసం
ఎదురు మాస్తుంటాయి
గమ్యహీన గాలితో పోటీపడే మనిషి
దేహాన్ని ఆత్మ నుంచి ఎడుదల చేసే
ఋతువు కోసం ఎదురు మాస్తుంటాడు
ఎన్ని ఉగాదులు నిన్ను పచ్చడి చేసుకుని
పప్పరించలేదు
ఋతువుల చేతులు మారే వెట్లు
నిన్ను కన్నెత్తయినా మాడలేదు
ఈ ఋతువులోకి అడుగు పెట్టే వెట్లు
వసంతోత్సవాలు చేసుకుంటాయి
సూర్యుడితోపాటు ౖపొద్దు తిరుగుడు పువ్వులా
తిరిగే నువ్వు మాౖతం జరుపుకో
రక్తోత్సవాలు-

— సాత్యకి

ఆపైన బొట్టెట్టుకుంటే సెందురుడే రాల్తాడు!

ఆల్ని సూడ్డాకి ముక్కోటి దేవతలే లెగొస్తారు
ఆ మొగం డెయిరెక్టరుగోడు ఆడించినట్టల్లా
మైనం ముద్దనా నొంగి పోవాలి... అంతే...
అప్పుడే అది యెన్న పూసోద్ది!
అందరి గుండెల్ని నిల్సిపోద్ది
తెయ్యిన గెంతు లేత్తున్నట్టా పడ్తే సాలు
మిగిల్న గెంతులు డూపు తీత్తారు
ఆ 'డూపు' లెవ్వరో మనకు వొయినం తెల్దు
ఆలు ఆ పద్తున్నా మనకి ఆప్ౖదు!
కట్టపడేవోడికి కూడ్నే దన్నట్టు
ఆల బతుకులికి కిరీతి గోవిందా!
సీకిట్టుడి మాయ యన్నేలకి పట్టేశారు
అందుకే ఒప్పేసుకో
సీకిట్టుడే య్యీ పెపంచకంలో మొదటి పాటోౖగాపుదు!

ఈరోగోడికి పక్కనాడే గుంట
కూతంత నదరుగా ఆన్తే సాలు
కాగిలించుగోరా బుల్లోడా అని డెయిరెక్టరు బొబనగానే
'అబ్బ! పరిగ్గ కుదర్నేదండి. య్యింకొక్కసారి'
అంటాడు
వ్వోరి తంౖడీ బూరెల గంప వోడు తన్నేత్తాడు
య్యీ తతంగం బోలుదు పిలుము తినేత్తాది
సినేమా తీసేవోడు సాల్లే వయ్యీ అన్ను...
అన్నేదు......
కల్లల్లో నీలెట్టేసుకోని సూత్తాదంతే......
ఇయ్యేవీ మన కల్లకాపడవ్...

ఈరమ్మగుంట వొక్క పొటపడానికి
ఎయ్యి టేకులు తింటాది
టేకు సెక్కలు కేకు ముక్కలూ కాదు.
మల్లీ సొప్తాను మల్లీ సొప్తానుఅంటదన్న మాట
'మల్లీ గట్టిగా య్యేడూ' అంటాదు డెయిరెక్టరు బాబు
కోపమొచ్చి పిలుం గొడ్డునా మేసేత్తోందిరా య్యీ
ముండ అనుకుంటూ
పొద్దూ సరు గోదు వోమూల గొల్లుమని పోతాదు
ఆ సావులోంచి య్యెప్పుడో యేద్పేడ్సి సత్తాది
అదే మన గుండెల్ని కెలికెక్కలికి వెయ్యి దోసిళ్ళతో
దోసుకు పోద్ది
అంతే య్యింక ఆలకెన్ని వ్వౖజాలో......!

ఆ యిలన్ గోదుయ్యేన్ని దెబ్బలు కొత్తాడో
ఆదు తలతీసేసినా మొల్సుకొచ్చే రామనా బెమ్మ!
ఎన్ని తూర్లు తెగ్గోసేసినామల్లీ మల్లీ ఆ కేసుకొచ్చే
అర్టిసెట్టు!
ఆడ్ని సూత్తే కొండంత కోపమొత్తాది
కాసేపటికో కూస్సేపటికో ఆ కోపమేన మనల్ని
వొదులుద్దికాని
ఆదు మాత్తరం సావదు!
అలాటప్పుదు ఆడ్ని సూత్తే పేనాల కెంత బయ్యమో!
ఆదు సావాల సావాల అని ఎయ్యి దేముళ్ళకు
మొక్కేత్తాం......

య్యింక య్యీ సినేమాల్లో ముసిలోలు
'సావు' అనగానే సచ్చిపోతారు.
ఆల్ని అదేపనిగ సూడ్నేం...... అందుకే...... ఆలకి
టపీమని సావు!
సత్తెంగ సొప్పాలంటే ఆ ముసిలోదు ఈరో గుంటదుకన్న
పద్పుగుంటాదు
వోతూరి ఆదు ముసిలేసాల కొప్పకుంటే
య్యింక ఆడి జెల్మంత ముసిలేసాలే...
య్యేదుగూ బొదుగూ లేని మక్కనాటోదు!
మునుపు మేట్నోర్లు గుమత్తాలు అలాగే ఎదిగేవోలు కారు!

ఈరమ్మగుంటకి వో అత్త వుంటాది
దాన్ని సూత్తే తాటకే సిటికెలో సత్తాది
దాని వోట ఆకాశం దూరెల్లిపోద్ది

అది నోరు మూసేసుకుంటె మనకు ఆకాశం దక్కేదు
కాదు
మన పున్నెమా అని అది ఎయ్యేలా నోరు మూసుకోదు!
సిట్టి సిట్టి బుజ్జి తల్లులు నేత ముంజలు
ముద్దు ముద్దు మాటలాడ్తావుంటె
య్యేటి పాప్పవే సిన్నమ్మి
సుకంగ పురుడోసుకున్నట్టుంటాదె......
మగోడి వేవ్రటా అనకు!
అల్లి మాత్తే గొడ్రాలె బిడ్డని బుదుంగున కనేత్తాది
పక్కనే తొంగున్న సంటోడి సిరునవ్వు సూసీగానె
సోకమే మర్సిపోతాం!

ఇయ్యే నారే సినేమాలు
అన్నీ నాక్కహేగే వుంటాయి
నాక్క యిస్టీవోడే దేముళ్ళందరూ అన్నట్టు!
మద్దులంతా నాక్కటే అన్నట్టూ వుంటాయి
ఆలు మాత్తరం య్యా మాట కొప్పుకోరు
ఆల మాట కాయం మరి!
అనుబవముస్నోలు కదా......
నొప్పుకోవాలి... మరి తప్పద్దేటి...?

యిలనోడు జైల్లో పడగానె
ఈరోగోడు ఆడి త్రైతక్కల గుంటని తగులుకోని
ఆల బావలూ బామ్మర్దులూ మరదల్లూ మద్దెలగాళ్ళూ
య్యింతా కాలం సెల్లని ముసిలోలు
అంతా నాక్కసారిగా నాక్క సోట ఆవడగానె
　　　వోకిలి ముందు సుక్కల ముగ్గు లెట్టేసినట్టు
గీతల ముగ్గు కాదు
బోలెడంత ఎలుతురొచ్చేత్తాది
ఆలు ఆలంతా సిటుక్కున వైకుంటంనా ఎలిగిపోద్ది!

బలే సినేమా బలే సినేమా...
య్యింటి కెల్లీ ఎల్లగానె సూసిందంతా గోయింద
య్యేటి మిగలదు! అదే అదే...... మల్లీ మల్లీ జెల్మలెత్తని
గొప్ప బతుకంట!

ఆరాల పాటలే కొత్త మిగిలినోళ్ళల్ల రోడ్లే సీసుకుంటాయి
ఆయ్యే నేకపోతే రోడ్డే నేదు......
య్యింక సినేమాకెలా ఎల్లం?





# ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక

## 1988 వినాయక చవితి
## కాలవ్వు దాటని కథలు
## మినీ కవితల పోటీ

రచయిత(త్రు)లకు, కవులకు, కవయిత్రులకు చక్కటి అవకాశం

కవితల పోటీ వివరాలు:

* ఆధునిక జీవన విధాన ప　సంక్లిష్టతని, భావ సంఘర్షణలను, ప్రయోగవాదాన్ని అధివాస్తవిక ధోరణులను దృష్టిలో వుంచుకుని ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక 1988 వినాయక చవితికి మినీ కవితల పోటీనీ, కాలవ్వు దాటని కథల పోటీని నిర్వహించదలిచింది.
* మినీ కవితల పోటీ ద్వారా ఔత్సాహికులను, యువ రచయిత (త్రు)లను ప్రోత్సహించదలిచాము.
* అభివ్యక్తిలో స్పష్టత, సూటిదనం, కవితాత్మ ఈ కవితలకి ప్రధానం

బహుమతులు

* మొదటి బహుమతి 500 రూపాయిలు
* రెండవ బహుమతి 300 రూపాయిలు
* 116 రూపాయిలు వంతున రెండు మూడవ బహుమతులు

* పది ఉత్తమ కవితలకు 50 రూపాయిల వంతున బహుమతులుంటాయి.

కాలవ్వు దాటని కథల పోటీ వివరాలు

* 1988 వినాయక చవితికి కాలవ్వు దాటని కథల పోటీని కూడా నిర్వహించదలిచాము.
* రచయిత్రులు, రచయితలు అమ్మలో కాలవ్వు దాటకుండా ఉండే చక్కటి ఇతివృత్తాలతో కథని లేదా స్కెచ్‌ని వ్రాసి పంపాలి.
* చుట్టూ సమాజంలో ఎన్నో సంక్లిష్ట సమస్యలకి ప్రతిబింబాలుగా, ప్రతిస్పందనలుగా ఈ కథలలో వుంటే మంచిది.
* ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.
* తిరస్కరించిన కథల్ని తిప్పి పంపే అవకాశం లేదు. కనుక స్వంత చిరునామా గల కవరు జతపరచనవసరం లేదు. రచయిత(త్రు)లు పూర్తి చిరునామా స్పష్టంగా రాయాలి.
* కవరుపై "వినాయక చవితి కాలవ్వు దాటని కథల పోటీ లేదా కవితల పోటీకి" అని స్పష్టంగా వ్రాయాలి.

బహుమతుల వివరాలు

* మూడు ఉత్తమ కథలకు 116 రూపాయిలు వంతున మూడు బహుమతులు
* సాధారణ ప్రచురణకు ఎన్నికైన పది కథలకు 75 రూపాయిల వంతున బహుమతులను ఇస్తాము.

రచయి(త)త్రులు, కవులు, కవయిత్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోనగలరని ఆశిస్తున్నాము.

కవితలు: కథలు చేరవలసిన ఆఖరు తేదీ: 15-8-88

చిరునామా:

1988 వినాయక చవిత కథలు/కవితల పోటీకి
ఎడిటర్: ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక
పి.బి.నెం. 712, విజయవాడ - 10

\- ఎడిటర్